క్లుప్తంగా

సత్యదీక్షల మాలధారణ



మాలధరించిన భక్తులతో ప్రచారకర్త కృష్ణబాబు

ఏలేశ్వరం: అన్నవరం సత్యనారాయణస్వామి వారి సత్యదీక్షలను పురస్కరించుకుని పట్టణంలో గురువారం పలువురు మాలధారణ చేపట్టారు. స్థానిక సత్యనారాయణస్వామి వారి ఆలయంలో సత్యదీక్ష ప్రచారకర్త నల్లిమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో మాలధారణ స్వీకరించారు. వారికి దేవస్థానం తరుపున దీక్షా వస్త్రాలు, మాలధారణ, స్వామివారి ఫొటో, పూజావిధానం పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7 నుంచి దీక్ష ప్రారంభం కాగా వచ్చే నెల 4వ తేదీతో ముగుస్తాయన్నారు. పురుషులు 27 రోజులు, మహిళలు 18 రోజులు దీక్ష చేపట్టవచ్చాన్నారు. భక్తులు దీక్ష చేపట్టిన స్వామి వారి అనుగ్రహం పొందాలన్నారు.

దళితులకు మిగులు, పోడు భూములు ఇవ్వాలి

తుని రూరల్: మండలంలో ఎన్నోఏళ్లగా సాగు చేసుకుంటున్న పోడుభూములు, మిగులు భూములపై దళితులకు హక్కులు కల్పించాలని మాల మహానాడు స్టేట్ ప్రెసిడెంట్ బి.ఎస్.రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకుమార్‌ను తమ ప్రతినిధులతో కలసి వినతిపత్రం అందజేసినట్టు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి రెండెకరాల చొప్పున భూమి ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు వై.సునీల్, న్యాయవాది మోహన్ నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి యూసఫ్ ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత



విద్యార్థినికి సైకిల్ అంజేస్తున్న కిషోర్‌రెడ్డి, శివరామకృష్ణ

తుని: స్థానిక శ్రీసరస్వతి విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో ఓ విద్యార్థినికి గురువారం సైకిల్ అందజేశారు. పట్టణానికి చెందిన కర్రి కిషోర్‌రెడ్డి ఆర్థిక సాయంతో సమకూర్చిన సైకిల్‌ను స్థానిక గరల్స్ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కాముడు శైలుకు దాత చేతుల మీదుగా అందజేశారు. దాత ఔదార్యంపై విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. సంస్థ అధ్యక్షుడు గొర్రెల శివరామకృష్ణ, చల్లా మంగరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

తొండంగి: ఎ.వి.నగరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా అంతరాయం క లుగుతుందని జగ్గంపేట ఈఈ రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎ.వి.నగరం, శృంగవృక్షం, సీతారాంపురం, కోదాడ, పెరుమాళ్లపురం, గడ్డిపేట, బచ్చియ్యపేట, కె.చోడిపల్లిపేట గ్రామాలకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

బాల్య వివాహాలు నేరం



జి.కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శంఖవరం: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని సర్పంచ్ ఈగల దుర్గా భవానీ అన్నారు. జి.కొత్తపల్లిలో ఐసీడీఎస్ సిబ్బందితో కలిసి గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ దుర్గాభవానీ మాట్లాడుతూ బాల్య వివాహాలతో ఆడ పిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఆడ పిల్లల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. వీటిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈగల చిన్నమ్మలు, సీడీపీఓ పద్మావతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రబీలో ఆరుతడి పంటల సాగు మేలు

ప్రత్తిపాడు: ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సీజన్‌లో రైతాంగం ఆరుతడి పంటల సాగు మేలని జగ్గంపేట వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ యింటి వీర గంగాధర్ చెప్పారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం రబీలో ఆయకట్టుకు సాగునీటి పంపిణీపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఏడీఏ యింటి వీర గంగాధర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో ఏలేశ్వరం మండలంలో 660 ఎకరాలకు, ప్రత్తిపాడు మండలంలో 250 ఎకరాలకు వెరసి 910 ఎకరాల ఆయకట్టుకు ఏలేరు కాలువ ద్వారా సాగునీరు అందే పరిస్థితులు లేదు కాబట్టి ఆరుతడి పంటలు సాగుచేసుకుంటే మేలని తెలిపారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని జగ్గంపేట వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏడీఏ యింటి వీర గంగాధర్ కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



గెద్దనాపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

కిర్లంపూడి: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం గెద్దనాపల్లిలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ఎలా ఉండాలో, పేదలను అభివృద్ధిలోకి ఎలా తీసుకురావాలో సీఎం జగన్ చేసి చూపించారని, అందుకే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలన్నారు. మరింత అభివృద్ధికి జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలసిన అవసరం ఉందని సూచించారు. తొలిత గెద్దనాపల్లి సచివాలయం-2లోని మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందజేసిన నగదు వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ సభ్యులు తోట గాంధీ, మొల్లేటి గంగాధర్, పెట్లు శ్రీనివాస్, జ్యోతుల దొరబాబు, ఇనకోటి గంగాధర్, బిరిసి రాజేష్, ఎంపీటీసీ బొడ్డేటి గోవిందు, కోఆప్షన్ సభ్యులు మీకా, సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: గొల్లలగుంటలో జరిగిన వై ఏపీ నీడ్స్ ఏపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ నేత తిరుమలరాజు రామకృష్ణరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను, అభివృద్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సీనియర్ నేత జ్యోతుల రామస్వామి, వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, మండల సచివాలయాల కన్వీనర్ బందారు రాజా, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పెద్దాడ రాజబాబు, బి.రామన్నదొర పాల్గొన్నారు.

సంక్షేమ సారధి మళ్లీ రావాలి

రౌతులపూడి: సంక్షేమ సారది,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జనం కోరుకుంటున్నారని జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం అన్నారు. స్థానిక సచివాలయం వద్ద జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ, మండల వ్యవసాయ కమిటి చైర్మెన్ వాసిరెడ్డి భాస్కరబాబు, వెఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, డీసీసీబీ డైరెక్టర్ పులి మదు, సర్పంచ్ కటారి అర్జునమ్మ, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మెన్ కె.సత్యన్నారయణ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: రమణయ్యపేట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అడపా పార్థసారథి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని ఆయన అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు యిజనగిరి శివప్రసాద్, జి.వెంకటరమణ, చిక్కాల లక్ష్మణరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

శంఖవరం: కత్తిపూడి సచివాలయం-2 పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ పర్వత రాజబాబు పాల్గొన్నారు. సంక్షేమ పథకాల జాబితా, వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరుం రాజేశ్వరి, సర్పంచ్ కొల్లు సత్తిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గాబు కృష్ణ, గౌతు నాగు, గౌతు అర్జబాబు, అడపా సోమేష్ పాల్గొన్నారు.

చామవరంలో...

తుని రూరల్: చామవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉత్సవంగా జరిగింది. గురువారం తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఆయన గ్రామంలో పార్టీ జెడాను ఎగరవేశారు. ఇంటింటా పర్యటించి అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా దాడిశెట్టి రాజాను గెలిపించాలన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటనందూరు: బొద్దవరంలో సర్పంచ్ వేగి లక్ష్మి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులతో కలిసి సంక్షేమ పథకాల జాబితా, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటా తిరిగి జగన్ నువ్వే మా నమ్మకం కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్, మంత్రి రాజాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు పాల్గొన్నారు.

తొండంగి: ఎల్లయ్యపేటలో జరిగిన ×వై ఏపీ నీడ్స్ జగన్‌' కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబు ముఖ్య అతిథిగా పాల్గొని సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్, గాబు రాజు, పార్టీ కన్వీనర్ బద్ది నూకరాజు, యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసు బాబుచౌదరి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, సర్పంచ్ సింగారయ్య పాల్గొన్నారు.

గండేపల్లిలో...

గండేపల్లి: గండేపల్లిలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా దివంగనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, వైస్ ఎంపీపీ కుంచె రాజా, జేసీఎస్ మండల కన్వీనర్ టి.మధు, గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు కేతిన బాబి తదితరులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

గోకవరం: ప్రజా సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని ఇటికాయలపల్లి, గాదెలపాలెం, గోపాలపురం గ్రామాల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, సర్పంచ్ కమ్మెల అచ్చిబాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్జలపూడి గ్రామంలో..

ప్రత్తిపాడు రూరల్: గజ్జలపూడి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామిశెట్టి చినబాబు అభివృద్ధి సంక్షేమ పథకాల నివేదికతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామ సర్పంచ్ అప్పలరాజు, వీరబాబు, పార్టీ నాయకులు బెహరా దొరబాబు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇటికాయలపల్లిలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



ఎల్లయ్యపేటలో పార్టీ జెండాను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు



రౌతులపూడి-2లో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

సీఎం జగన్ పాలనలో అభివృద్ధి పరుగులు

తుని: రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైపు ప్రజలు ఉన్నారనిఅన్నారు. పట్టణంలోని 19, 20, 21 వార్డుల పరిధికి సంబంధించి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఇసలకలపేట సచివాలయంలో జరిగింది. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి ప్రారంభించారు. దివంగతనేల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను, నాలుగున్నర ఏళ్లలో జరిగిన సంక్షేమం , అభివృద్ధికి సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మార్నీడి శ్రీను, కౌన్సిలర్లు ఆచంట సురేష్, ఆర్.జీవరత్నం, నాయకులు కొండా వెంకట్రావు, త్యాడి శంకర్రావు, దండెం నాగు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



తునిలో జరిగిన కార్యక్రమంలో పథకాలను వివరిస్తున్న సీపీ సుధారాణి

ఏలేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



ఏలేశ్వరంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు పాపారావు

ఏలేశ్వరం: పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైద్యుడు పాపారావు ఆధ్వర్యంలో 7, 10, 11 వార్డుల పరిధిలో సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రతిఇంటికి, ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించామన్నారు. ప్రతివార్డులోను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అలమండ చలమయ్య, బదిరెడ్డి గోవిందు, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్‌కుమార్, కోరాడ ప్రసాద్, జువ్విన వీర్రాజు, తొండారపు రాంబాబు, కాకాడ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా ఇళ్ల స్థలాలు

- ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులకు న్యాయం
- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం: గ్రామ శివారున ఇందిరమ్మ మోడల్ కాలనీలో పట్టాలు పొందిన అర్హులైన లబ్ధిదారులకు నెల రోజుల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్టు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తెలిపారు. ఇందిరమ్మ కాలనీని ఆనుకుని వెళుతున్న ముసురుమిల్లి కాలువను దారి మళ్లించేందుకు గురువారం చేపట్టిన పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 2007లో ఇందిరమ్మ మోడల్ కాలనీలో పలువురికి పట్టాలు మంజూరు చేశారు. తదనంతరం ఈ స్థలాల మీదుగా ముసురుమిల్లి కాలువ వెళ్లడంతో సుమారు 30 మంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారు. దశాబ్ద కాలంగా వీరు అనేక మంది అధికారులు, నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోయింది. ఇటీవల ఈ సమస్యపై ఎంపీపీ సుంకర శ్రీవల్లి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జేసీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన వారు లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా కాలువ దారిని మళ్లించి స్థలాలు అప్పగించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా గురువారం కాలువ పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నెల రోజుల్లో లబ్ధిదారులకు స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు సుంకర వీరబాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, తోలేటి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ మోడల్ కాలనీలో కాలువ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

పుస్తక పఠనంతో విజ్ఞానం



తుని గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



ఏలేశ్వరంలో జరిగిన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

కోటనందూరు: పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని లైబ్రేరియన్ బీ నాగరత్నం అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ నాగరత్నం మాట్లాడుతూ చిన్న పిల్లలకు నీతి కథల పుస్తకాలు, పెద్దవారికి ఆధ్యాత్మిక పుస్తకాలు, నిరుద్యోగులకు కాంపిటేటివ్ పుస్తకాలు, మహిళలకు వివిధ రకాల నవలలు, అన్ని రకాల దిన పత్రికలు లైబ్రేరిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాళీ, సెలవు దినాల్లో అన్ని వర్గాల వారు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవరుచుకోవాలని సూచించారు.

తుని: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాంతినగర్‌లోని తుని శాఖ కార్యాలయంలో గురువారం విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. తుని పరిసర ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థలకు చెందిన 95 మంది విద్యార్థులు హాజరయ్యారు. డెక్కన్ కెమికల్స్ కంపెనీ యాజమాన్యం రూ.50 వేలు విలువ చేసే స్టడీ టేబుల్స్‌ను అందజేశారు. కె.నాగభూషణం, పతాంజలి శాస్త్రి, బి.వెంకటపతి రాజు, ఎంపీపీ. రమణ పాల్గొన్నారు.

ఏలేశ్వరం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మార్పీఎస్ సభ

తొండంగి: ఎస్సీవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ తుని నియోజకవర్గ కన్వీనర్ కింతాడ సత్తిబాబు గురువారం పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు ఈ సభకు హాజరుకావాలని కోరారు.

విధుల బహిష్కరణ



ప్రత్తిపాడు కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల నిరసన

ప్రత్తిపాడు: నంద్యాల బార్ అసోసియేషన్ సభ్యుడు మంద విజయ్‌కుమార్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ పుల్లయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో మంద విజయకుమార్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బార్ ప్రధాన కార్యదర్శి బొంగుభూరి మధుబాబు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, న్యాయవాదులు రక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామకృష్ణ, బలరాముడు, వెంకట్రావు, బార్ ప్రతినిధులు జె.రాజేష్, లింగంపల్లి శివకుమార్, పోతుల జోగేష్, రాయి అత్యుత రామారావు, నాగేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

పింఛను పెంచాలి



గోకవరం ఆర్టీసీ డిపో ఎదుట విద్రోహదినం నిర్వహిస్తున్న ఈపీఎస్95 పెన్షనర్లు

గోకవరం: స్థానిక ఆర్టీసీ ఈపీఎస్ 95 మంది పెన్షనర్లు గురువారం డిపో ఎదుట పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు కనీస పింఛను రూ.వెయ్యి మినహా గత 28 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం పెంచలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే కనీస పింఛను రూ.5 వేలు చేస్తానన్న ప్రధాని మోదీ ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఇప్పటికైనా తమకు కనీస పింఛను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల మంగరాజు, వై.మాధవరావు, మంగరాతి నాగేశ్వరరావు, ప్రగడ సత్యన్నారాయణ, అల్లాడ సత్యన్నారాయణ, బచ్చు సుబ్బారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ప్రతిభ పెంచేందుకు కృషి



దివ్యాంగులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ డాక్టర్ రాము, ఎంఈఓ, నాయకులు

తుని రూరల్: సమాజంలో అందిరిలాగే దివ్యాంగులలో (ప్రత్యేక అవసరాల విద్యార్థులు) ప్రతిభా నైపుణ్యాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ పరవాడ గీతాదేవి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ డాక్టర్ రాము, వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు పోతల రమణ పాల్గొన్నారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతులు చదువుతున్న ప్రత్యేక అవసరాల (వినికిడి, దృష్టి సమ్యలు) పిల్లలకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ డాక్టర్ రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సాధారణ విద్యార్థులువలే దివ్యాంగులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ అకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఈడీఎస్ఎస్ టీచర్ కొండబాబు, ఐఈఆర్‌పీలు రాంబాబు, శ్రీనివాస్, సీఆర్‌పీలు శ్యామల, లక్ష్మి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో గురువారం దివ్యాంగ పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓ అబ్బాయి ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలోని పిల్లలకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులమీదుగా ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

తొండంగి: స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, ఎంపీడీఓ పసుపులేటి సతీష్ తదితరులు 10 మంది దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు దడాల విజయ్, ఐఈఆర్‌టీ వలంటీర్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం చేరిన రఘురాజు పాదయాత్ర



సత్యదేవుని తొలిపావంచా వద్ద ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు

అన్నవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి అవ్వాలని కోరుతూ విజయనగరం జిల్లా బొడ్డవల గ్రామం నుంచి తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన పాదయాత్ర గురువారం అన్నవరం చేరుకుంది. సత్యదేవుని తొలిపావంచా వద్ద ఆయన కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల ఎనిమిదో తేదీన తన స్వగ్రామమైన బొడ్డవర నుంచి పాదయాత్ర ప్రారంభించానన్నారు. ఈ యాత్ర తిరుమల వరకు 43 రోజులు, 820 కిలోమీటర్లు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటి వరకూ 162 కిలోమీటర్లు పాదయాత్ర సాగిందన్నారు. తనతోపాటు సుమారు 30 మంది పార్టీ నాయకులు పాదయాత్రలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

బెండపూడి వద్ద స్వాగతం

తొండంగి: ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు పాదయాత్రకు బెండపూడి వద్ద ఘన స్వాగతం లభించింది. వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, వైఎస్సార్ సీపీ మండల యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి తదితరులు రఘురాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీనాయకులు బూసాల గణపతి, రాజేష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

సెబ్ దాడులు : నలుగురి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్-ఎస్ఈబీ) పరిధిలోని ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాల్లోని వివిధ గ్రామాల్లో గురువారం దాడులు నిర్వహించి, 40 లీటర్ల సారాతో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్టు సెబ్ సీఐ పి.అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గెద్దనాపల్లి గ్రామంలోని సారా బట్టీలపై దాడులు నిర్వహించి, సారా తయారీకి సిద్ధం చేసిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. పది లీటర్ల సారాతో వన్నెం వీరబాబును అదుపులోకి తీసుకోగా, మాయలేటి శ్రీను పరారయ్యాడు. రామకృష్ణాపురంలో 20 లీటర్ల సారాతో బగ్గా రాంబాబును అదుపులోకి తీసుకున్నారు. ఇ.గోకవరంలో 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. వేములపాలెంకు చెందిన తుట్టా సత్యనారాయణను అరెస్టు చేసి, అతని నుంచి పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. చింతలూరులో సారా కేసులో పరారీలో ఉన్న వాసంశెట్టి శ్రీనును అదుపులోకి తీసుకుని కిర్లంపూడి తహసీల్దార్ వద్ద హాజరపరిచినట్టు సెబ్ సీఐ అశోక్ తెలిపారు.

గంజాయి రవాణాపై కేసు

తుని: అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ గీతా రామకృష్ణ గురువారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా దర్శి మండలం శివరాజనగరం గ్రామానికి చెందిన బత్తుల శ్రీను ట్రావెల్ బ్యాగులో 2.690 కిలోల గంజాయితో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సీతారామపురం జంక్షన్ వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. సీఐ అందిన ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఓ వ్యక్తి దగ్గర కొనుగోలు చేసి తన స్వగ్రామం పరిసరాల్లో అమ్ముతున్నట్లు నిందితుడు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పర్చగా14 రోజుల రిమాండు విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

GENERAL PUBLICATION

Under instructions from our client, Shriram Finance Ltd., registered office at Chennai and branch office at Balaji Road, Tuni, we issue this notice to the general public.

Our client is intend to advance loan to Sri.Keerthi Murali Krishna, S/O Nageswara Rao, who agreed to create equitable mortgage relating to the under mentioned schedule properties belongs to him.

The public is hereby informed that if anybody has got any objection in respect of the mortgage of the schedule property, kindly contact under mentioned address within one week. Otherwise, the same is treated as no objection.

:Schedule:

1) Property under Regd., settlement deed Dt:27-6-2018 bearing no:5404/2018:

Previously East Godavari District, Presently Kakinada District, Tuni Sub-registry, Thondangi Mandal, Thondangi village, S.No:514, R.C.C roof house and site bearing D.No:4-299 to an extent of 242sq yards within the following boundaries and measurements with all usufruct, water ways and all easementary rights.

East: 73'3" site of Canthagoru Krishna; West: 73'3" joint way; South: 29'9" site of Bodasakurru Venkata Rao; North: 29'9" site sold by the executant to Vayileti Lakshmi.

2) Property under Regd., sale deed Dt:2-6-2018 bearing no:3231/2018:

Previously East Godavari District, Presently Kakinada District, Prathipadu Sub-registry, Sankavaram Mandal, Kathipudi Gram Panchayath, Kathipudi village, S.No:201/3 land to an extent of Ac.1.64cents divided into house sites, vacant site to an extent of 172.15sq.yards within the following boundaries and measurements with all usufruct, water ways and all easementary rights.

East: 37 feet site sold by Parvatha Annapurna to Yamana Suresh Babu; West: 37 feet site of Chelluri Satyanarayana; South: 44.9 feet 12feet width road; North: 39 feet site of executant.

G.S.M.N.SWAMY, B.Com., B.L., G.A.S.S. JYOTHI, B.L.,
ADVOCATES
Dr.No:8-24-6, BF-1, KAKINADA-4. Ph:9866191397